క్లుప్తంగా

రేపు రైతు, కౌలు రైతుల సమన్వయ సదస్సు



ఆచంట మండలం వల్లూరులో వరి పనలు పరిశీలిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: మిచాంగ్ తుపానులో తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకోవడానికి ఆచంటలో రైతులకు, కౌలు రైతులకు సమన్వయ సదస్సు నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రకటించారు. మిచాంగ్ తుపాన్‌తో నేల నంటిన వరి చేలను మంగళవారం వల్లూరులో పరిశీలించారు. తుపానుతో తీవ్రంగా నష్టపోయామంటూ కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం అందించే సహాయం రైతుల ఖాతాల్లో వేయడం వల్ల కౌలురైతులకు మొండి చేయి మిగులుతుందని మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు దృష్టికి తీసుకు రావడంతో స్పందించారు. ఇరువురు మధ్య సమన్వయ సదస్సు నిర్వహించి ఆదుకోనే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సమన్వయ సదస్సును ఈ నెల 14వ తేదీ గురువారం ఆచంట ఏఎంసీలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామన్నారు. రైతులు ఎవరూ ఆధైర్య పడవద్దన్నారు. ఇప్పటికే నష్ట అంచనాలు ప్రారంభమయ్యాయన్నారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, సొసైటీ చైర్మన్ నారిన బాబులు, ఏఎంసీ డైరక్టరు మొల్లేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ రోగికి సాయం

పాలకొల్లు అర్బన్: బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఇంగువ బాలనరసింహారావు అనే పది సంవత్సరాల బాలుడికి వసుధ ఫౌండేషన్ తరఫున వైద్య ఖర్చులకు రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం బాలుడు తండ్రి దుర్గారావుకి అందజేశారు. పెనుగొండ మండల సిద్ధాంతం శివారు గటాల దిబ్బకు చెందిన బాల నరసింహరావు వైజాగ్ క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాలుడు పరిస్థితిని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు దృష్టికి పాలకొల్లు కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు తీసుకు వెళ్లారు. దీంతో ఆయన స్పందించి రూ.20వేలు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి సూరిబాబు, చంటిరాజు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష బిల్వార్చన



లక్ష బిల్వార్చన పూజలు చేస్తున్న భక్తులు

మొగల్తూరు: కార్తీకమాసం కావడంతో మొగల్తూరులోని పురాతన పార్వతీ పరమేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం లక్ష బిల్వారన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు కొత్తలంక ప్రసాద్, బాపన్నల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

వరి చేలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



గుంపర్రులో దెబ్బతిన్న వరిచేలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

యలమంచిలి: మార్టేరు వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు మంగళవారం గుంపర్రు, కాంబొట్ల పాలెం గ్రామాలలో పర్యటించారు. ఇటీవల మిచాంగ్ తుఫాన్ వలన దెబ్బతిన్న వరి చేలను పరిశీలించారు. తుపాను తాకిడికి తలలు వాలిన వరి కంకులు మొలకెత్తకుండా ఉండాలంటే లీటరు నీటిలో 50 గ్రాముల ఉప్పు కలిపి వరి పంటపై పిచికారి చేయాలని సూచించారు. అలా చేయడం వల్ల నీటిలో మునిగిన ధాన్యపు గింజలు మొలకెత్తవని చెప్పారు. దాళ్వా పంటకు వెంటనే నారుమడులు పోసుకోవాలని చెప్పారు. తక్కువ కాలంలో పంట చేతికి వచ్చే విత్తనాలను దాళ్వాలో సాగు చేయాలని చెప్పారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కుక్కల లీలా కుమార్ వరి, చేపల చెరువులను పరిశీలించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఎంవీ కృష్ణాజీ, డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, డాక్టర్ వై సతీష్ రైతులు గణపాబత్తుల ఏసుబాబు, జడ్డు బదరీ నారాయణ, పల్లి జార్జిబాబు, భీమాల రాంబాబు, చేగొండి సత్యనారాయణ (బూరియ్య) పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యంపై కేసు

ఉండి: మండలంలోని మహదేవపట్నం గ్రామంలో చేపల చెరువుపై పనిచేస్తున్న కోళ్ల సురేష్ అనే యువకుడు అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సురేష్ గత ఏడేళ్ల నుండి గ్రామంలోని ఓ రైతు వద్ద చేపల చెరువుపై పని చేస్తున్నాడు. అయితే సురేష్ ఈ నెల 7న బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో చెరువు యజమాని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వారు సురేష్ ఆచూకీ ఎంత ప్రయత్నించినా లాభం లేకపోవడంతో మంగళవారం పోలీసులను ఆశ్రయించారు.

సంక్షేమ పథకాల రథసారథిని ఆశీర్వదించండి

గుడాల శ్రీహరి గోపాలరావు

యలమంచిలి: సంక్షేమ పథకాల రథసారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. కొంతేరు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పక్షపాతం చూపకుండా ప్రజలంతా తనవారిగా చూసుకునే పాలన సాగించిన ముఖ్యమంత్రిని ఇంతవరకు మనం చూడలేదన్నారు. చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలకు మోసపోకుండా ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డికి ఓటేసి బాసటగా నిలబడాలని ఆయన కోరారు. కొంతేరు గ్రామంలో ఈ నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష నగదు బదిలీలో 25 పథకాల ద్వారా రూ.19,83,28,669 కోట్లు, పరోక్ష నగదు బదిలీలో మరొక 8 పథకాల ద్వారా రూ.9,37,79,864 కోట్లు, గ్రామాభివృద్ధికి రూ.1,09,90,189 కోట్లు వెరసి మొత్తం రూ.30,30,98,722 కోట్లు ఖర్చు చేసినట్లు వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రగతి నివేదిక బోర్డులను ఆయన ఆవిష్కరించారు. అనంతరం సెంటర్‌లో ఉన్న దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాయకులంతా పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ జక్కంశెట్టి సుభాష్ చంద్రబోస్, నాయకులు పోలుకొండ ఏలియా భక్తసింగ్, కొయ్యే నాగేశ్వరరావు, నిమ్మకాయల రామకృష్ణ, పెచ్చెట్టి కృష్ణాజీ, సదమళ్ల బాలరాజు, బొలిశెట్టి వెంకట నరసింహ నారాయణరావు, వీరవల్లి సత్యనారాయణ, కడలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెనుమదంలో..

పోడూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కోరుకున్న సుపరిపాలన అందిస్తున్న ఘనత సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదేనని పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరిగోపాలరావు(గోపి) అన్నారు. పెనుమదం-2 సచివాలయం పరిధిలో మంగళవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరించారు. ముందుగా వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గోపి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతీకుటుంబానికి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, మండలకన్వీనర్ పితాని చిన్నా, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, అప్పన్నచెరువు సర్పంచ్ బీరా కుమారి, ఎంపీటీసీ సభ్యుడు చుట్టుగుల్ల ఆంజనేయులు, గ్రామకమిటీ అధ్యక్షుడు గెద్దాడ ఏసు, అల్లు మురళి, బొడ్డు బాబి తదితరులు పాల్గొన్నారు.



పోడూరు: పెనుమదంలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి



పెనుగొండ: సిద్ధాంతం నక్కావారి పాలెంలో సంక్షేమ వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

సీఎం జగన్‌తోనే సంక్షేమం

పెనుగొండ: ప్రతీ కుటుంబానికి సంక్షేమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, సంక్షేమం కొనసాగాలంటే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని సిద్ధాంతం ఎంపీటీసీ సభ్యుడు చిన్నం ఏడుకొండలు అన్నారు. మంగళవారం సిద్ధాంతం నక్కావారి పాలెం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు సాకా సుబ్రహ్మణ్యం, పలివెల శ్రీను, కాసాని శ్రీను, పార్టీ ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ కుసుమే రాంబాబు, సచివాలయ కన్వీనర్లు నక్కా రామకృష్ణ, రొక్కాల సామ్యేలు, దార్లంక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వెలివెలలో..

పాలకొల్లు అర్బన్: ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఏపీకి మళ్లీ సీఎంగా కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకోవాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు అన్నారు. పాలకొల్లు మండలం వెలివెల గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఆయన ఎగురవేశారు. ప్రత్యక్ష ప్రయోజనాలుగా రూ.10,24,75,886, పరోక్ష ప్రయోజనాలుగా రూ.3,13,38,748, అలాగే గ్రామంలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.4,00,59,822, మొత్తంగా రూ.17,38,74,456 గ్రామానికి ప్రయోజనం కలిగిందన్నారు. సర్పంచ్ కెల్లా సింహాచలం, వైస్ ఎంపీపీలు యన్నాబత్తుల నాగేశ్వరరావు, పడవల సునీల్ బాబు, ఉపసర్పంచ్ కందుల వెంకటేశ్వరరావు, గూడూరి వెంకట నరసింహరావు, మన్నె కోటేశ్వరరావు, విత్తనాల నరసింహరావు, సరెళ్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

దోచుకోవడం, పంచుకోవడమే బాబు లక్ష్యం

పెనుమంత్ర: రాష్ట్రాన్ని దోచుకోవడం, పంచుకోవడం లక్ష్యంగా చంద్రబాబు కొన్ని దుష్టశక్తులతో కలిసి ఎన్నికల్లో ముందుకు వస్తున్నారని ఆయన మాయమాటలను నమ్మి మోసపోవద్దని వైఎస్సార్ సీపీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధ జోగిరెడ్డి అన్నారు. మంగళవారం ఓడూరు గ్రామంలో సర్పంచ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన వై నీడ్ ఏపీ జగన్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చంద్రబాబు మాయమాటలు నమ్మి టీడీపీ పక్షాలకు ఓటు వేస్తే రాష్ట్రంలో పేదల అభివృద్ధి సంక్షేమపథకాలు రద్దు చేస్తారని ఆమె అన్నారు. సర్పంచ్ బుర్రారవికుమార్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చాక గ్రామంలో సుమారు రూ., 23 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. కార్యక్రమంలో పెన్మెత్స విశ్వనాథరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చెన్నారెడ్డి, మండల బీసీసెల్ అధ్యక్షులు దొంగ దుర్గా ప్రసాద్, వైఎస్సార్‌సీపీ ఓడూరు. కొయ్యేటిపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు చిలువూరి హరివెంకట ప్రసాద్‌వర్మ, మేడపాటి సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు అర్బన్: వెలివెలలో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ కెల్లా సింహాచలం



పెనుమంత్ర: ఓడూరులో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న పెన్మెత్స విశ్వనాథరాజు

ఉత్సాహంగా గడపగడపకు మన ప్రభుత్వం

యలమంచిలి: పనిచేసే ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలంతా మరొకసారి ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం లక్ష్మీపాలెం గ్రామంలో ఆయన ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వలంటీర్ల సేవలు, అధికారుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్లిపాలెం ప్రజలు రోడ్డు సమస్య గురించి వివరించారు. సమస్యను పరిష్కరిస్తానని గోపి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ గటిగంటి మహేష్, ఎంపీటీసీ సభ్యుడు ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లాడి ఏడుకొండలు, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, జేసీఎస్ మండల కన్వీనర్ ఓడూరి భాస్కరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, చల్లా విశ్వేశ్వరరావు, వల్లభు సాయి వెంకట నరసింహారావు, ఉచ్చుల స్టాలిన్ పాల్గొన్నారు.



లక్ష్మీపాలెంలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

జోరుగా కార్తీక వనసమారాధనలు



పెనుగొండ: ఆచంట రామేశ్వరస్వామి ఆలయంలో భోజనం వడ్డిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



పాలకొల్లు అర్బన్: శివదేవునిచిక్కాలలో ఉసిరిచెట్టుకి పూజలు చేస్తున్న మహిళలు

పెనుగొండ: కార్తీక మాసం ముగియనుండడంతో మంగళవారం ఆచంట మండలంలో కార్తీక వన సమారాధనలు జోరుగా సాగాయి, ఆచంట శ్రీరామేశ్వర స్వామి ఆలయంలోనూ, కందరవల్లి ఉమా మల్లేశ్వర స్వామి ఆలయంలోనూ, ఆచంట వేమవరంలోని సోమేశ్వర స్వామి ఆలయంలోనూ వేలాది మందికి వన సమారాధన నిర్వహించారు. కులాలకు అతీతంగా ఆయా ఆలయాల్లో నిర్వహించిన వన సమారాధనలకు వేలాది భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆచంటలోని రామేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జక్కంశెట్టి చంటి, సర్పంచ్‌లు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, సుంకర సీతారామ్, బోడపాటి బుల్లియ్య, ఇన్‌చార్జ్‌లు ముత్యాల నాగేశ్వరరావు, మొల్లేటి రామకృష్ణ పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: కార్తీక మాసంలో ఉసిరిచెట్టుకి పూజలు చేసి సహపంక్తి భోజనాలు చేయడం వల్ల ప్రజల్లో ఐకమత్యం పెంపొందుతుందని సర్పంచ్ దిడ్ల మణివజ్రం చెప్పారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాలలో స్పందన వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్తీక వనసమారాధనలో ఆమె పాల్గొని మహిళలను అభినందించారు. ముందుగా మహిళలు ఉసిరిచెట్టుకి పూజలు చేశారు. క్లబ్ అధ్యక్షురాలు ర్యాలి శుభ, ర్యాలి వర్ధిని, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, పెచ్చెట్టి లక్ష్మీ విమల, కాసా విజయ దుర్గాభవాని, మాముడూరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని స్థానిక కూరగాయల వర్తక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వనసమారాధనను నిర్వహించారు. కూరగాయల వర్తకులతో పాటు ఇతర వర్తకులను గ్రామస్తులను వన సమారాధనకు ఆహ్వానించారు. సాంప్రదాయం ప్రకారం మార్కెట్‌లో ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు.

తుపాను బాధితులను ఆదుకుంటాం

పెనుమంత్ర: తుపాను ప్రభావిత ప్రాంతాల రైతులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆర్డీఓ ఎం ఏ అంబరీష్ అన్నారు. మంగళవారం ఆయన వెలగలేరు, ఆలమూరు, బట్టల మగుటూరు గ్రామాల్లో ఆయన పర్యటించి రైతులను కలిసి వారి ఇబ్బందులను అడిగితెలుసుకున్నారు. పాడి ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం బ్రాహ్మణచెర్వులో రైస్‌మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ డీవీఎస్ అశోక్‌వర్మ, ఏఓ అడబాల జ్యోష్నల, ఏఈఓ సత్యనారాయణ పాల్గొన్నారు.



భట్లమగుటూరులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న నరసాపురం ఆర్డీఓ అంబరీష్

క్షీరారామలింగేశ్వరుని సేవలో అంబరీష్

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామ లింగేశ్వరస్వామిని నరసాపురం ఆర్డీఓ ఎంఏ అచ్యుత అంబరీష్ దర్శించుకున్నారు. మంగళవారం కార్తీక మాసం చివరిరోజు కావడంతో కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చిన అంబరీష్ కుటుంబ సభ్యులు క్షీరారామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఈఓ యార్ల సూర్యనారాయణ పాల్గొన్నారు.

నన్నయ్య యూనివర్సిటీలో ఏఎస్ఎన్ఎం విద్యార్థుల ప్రదర్శన

పాలకొల్లు సెంట్రల్: ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, రాజమహేంద్రవరంలో జరిగిన సౌత్ వెస్ట్‌జోన్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పట్టణానికి చెందిన అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. డిసెంబర్ 9 నుండి 12 వరకూ జరిగిన కార్యక్రమంలో దాండియా, జానపదం, భరతనాట్యం మొదలైన నృత్యాలలో నైపుణ్యాలను ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, అధ్యాపకులు డాక్టర్ వి.విజయలక్ష్మి, కె.పార్థసారథి తదితరులు విద్యార్థులను అభినందించారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల ధర్నా

పోడూరు: సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులు స్థానిక ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లు ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్షురాలు పీతల రాజమణి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. యు.ఉమాదేవి, ఆర్.కుమారి పాల్గొన్నారు.

కంటి శస్త్ర చికిత్సల కోసం ఏలూరుకు తరలింపు

పాలకొల్లు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో కంటి శస్త్ర చికిత్సల కోసం గుర్తించిన రోగులను ప్రత్యేక బస్సులో రోగులను ఏలూరు ఆశ్రమం ఆసుపత్రికి తరలించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.నవ్యజీవన్ తెలిపారు. లంకలకోడేరు పీహెచ్‌సీ పరిధిలో మొదటి విడతలో 23 మందిని గుర్తించినట్లు తెలిపారు. వీరికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసిన అనంతరం వారిని ప్రత్యేక వాహనంలో వారి స్వస్థలాలకు తీసుకువస్తామన్నారు. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్‌ఎన్ ఎలిజబెత్, హెల్త్ సూపర్‌వైజర్లు ఎస్‌కే అమళేశ్వరరావు, డి.కమల, ఉదయచంద్ర పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

పోడూరు: జిన్నూరు శివారు భూపయ్యచెరువులో శ్రీ ముఖదారమ్మ అమ్మవారి ఆలయ 11వ వార్షికోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. పాలకొల్లు హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన దాత దేవరపల్లి గోవిందు ఆర్థిక సహకారంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి గ్రామోత్సవం, జాతర ఘనంగా జరిపారు.

నేడు అబ్బిరాజుపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

యలమంచిలి: మండలంలని అబ్బిరాజుపాలెం గ్రామంలో బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, మధ్యాహ్నం పెనుమర్రు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓడూరి భాస్కరరావులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యం

మొగల్తూరు: ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి అన్నారు. మంగళవారం మోడి, పేరుపాలెం సౌత్ గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 50 రోజులు పాటు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వకూ నిర్వహ/ చే ఈ క్రీడా సంబరాలు దేశంలో ఏరాష్ట్రంలోను నిర్వహించడం లేదన్నారు. ఈ సందర్భంగా యువతకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తిరుమాని విజయలక్ష్మీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కైలా సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి ఏసుబాబు, వేగి బాబి, తన్నీడి గిరి, రేవు రాంబాబు, రేవు నారాయణమూర్తి, ముక్కు దుర్గారావు, అయితం బుజ్జి, పోతుల రమేష్, కడలి ఏసు, డిఎస్‌వి సత్యనారాయణ కడలి సోంబాబు, బెల్లంకొండ గిరి తదితరులు పాల్గొన్నారు.

యర్రంశెట్టివారిపాలెంలో..

నరసాపురం రూరల్: యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడలపైమక్కువ పెంచుకోవాలని యర్రంశెట్టివారిపాలెం సర్పంచ్ యర్రంశెట్టి నాగముత్యమాంబ సూచించారు. మంగళవారం నరసాపురం మండలంలో వైఎస్‌పాలెంలో ఆడుదాం ఆంధ్ర పేరుతో నిర్వహించే క్రీడలకు సంబంధించి యువతకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు చినిమిల్లి చందు, నాయకులు యర్రంశెట్టి బాబులు, పెట్టా రామారావు, మైలాబత్తుల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్, పులపర్తి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పోడూరు: ఆడుదాం..ఆంధ్ర క్రీడాపోటీల్లో బాలబాలికలు, యువత, వయోజనులు ఉత్సాహంగా పాల్గొనాలని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వం పంపిణీ చేసిన స్పోర్ట్స్ కిట్‌లను గ్రామ పంచాయతీలకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జెడ్పీటీసీ పెద్దిరాజు, ఎంపీపీ సుమంగళి సాగర్‌లు మాట్లాడుతూ ఆడుదాం..ఆంధ్ర కార్యక్రమం ద్వారా సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలో భారీ ఎత్తున క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.సుహాసిని, మండల కన్వీనర్ పితాని చిన్నా, సర్పంచ్‌లు శెట్టిబత్తుల సువర్ణరాజు, గొట్టుముక్కల సోనియారమేష్, రామన వీర్రాజు, గుబ్బల ఉషారాణి బ్రహ్మం, ఇళ్ల లక్ష్మీచంద్రిక, గుడాల శిరిష చంటి, కుచ్చర్లపాటి పద్మనాభరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



పేరుపాలెం సౌత్‌లో క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాపూజీ



పోడూరు: స్పోర్ట్స్ కిట్‌లను అందజేస్తున్న నాయకులు